# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL    ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి    శుక్రవారం 18-04-2025    సంపుటి : 06    సంచిక : 339    పేజీలు : 8    వెల : రూ 1-00







## ఏపీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన

అమరావతి:ఏప్రిల్ 17ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రానున్నారు. రాజధాని పనుల పున రుద్ధరణ కోసం మే 2న రానున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు.తుళ్లూరు మండలం వెలగ పూడిలో ఉగాది రోజున పీ4 కార్యక్రమం జరిపిన ప్రదేశం లోనే ప్రధానమంత్రి కార్య క్రమం కూడా నిర్వహించను న్నారు. ఈ సందర్భంగా అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారని సమాచారం.ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులను సీఎం చంద్ర బాబు కోరారు. ఇప్పటికే సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లను ప్రభుత్వం ఆమోదించింది. మూడేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో వీటి నిర్మాణం పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు.మంత్రుల చాంబర్లు, సంబంధిత హెచ్‌వోడీ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా నిర్మాణాలు కొనసాగాలని సూచించారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి, ఏప్రిల్ 17: దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఈ ఏడాది యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. గురువారం తన ఎక్స్ ఖాతా వేదికగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయడుకు సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు మన దేశానికి.. మరి ముఖ్యంగా మన తెలుగు జాతికి గర్వ కారణమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సేవను అంకిత భావంతో చేస్తున్నారంటూ రామ్మోహన్ నాయుడుపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. ఇది దేశంలోని యూవతకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన రాష్ట్రంతోపాటు దేశ పురోగతికి కృషి చేస్తూ.. ప్రపంచ వేదికపై భారత్ స్వరాన్ని వినిపిస్తూ.. ఆయన నిరంతరం విజయాలను సాధించాలని కోరుకొంటున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ఈ ఏడాది జనవరిలో యూరప్‌లోని దావోస్ వేదికగా ప్రపంచ ఆర్థిక సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ తదితరులు హాజరయ్యారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కేంద్రమంత్రులు సైతం వెళ్లారు. వారిలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉన్నారు. అయితే ఈ ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ చేసిన ఏపీ ప్రభుత్వం


అమరావతి, ఏప్రిల్ 17: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో ఈ రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అలాగే సీఏంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.తాజాగా అంటే.. ఏప్రిల్ 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

## 2026 నాటికి నక్సలిజం ఇక చరిత్రే: అమిత్‌షా



న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: నక్సలైట్లు కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31 వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారని ఆయన పేర్కొన్నారు. నక్సల్స్‌ను రూపు మాపడంలో సీఆర్పీఎఫ్ వెన్నుముకగా నిలిచినట్టు ఆయన చెప్పారు. మధ్య ప్రదేశ్ లోని నీముచ్ జిల్లాలో గురువారం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన రైజింగ్‌డే ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలైట్లను ఏరివేయడంలో సీఏపీఎఫ్ తోపాటు సీఆర్పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ ( కోబ్రా) యూనిట్, భద్రతా దళాల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్నంది. గెరిల్లా, జంగిల్ యుద్ధాల్లో ఆ దళం ఆరితేరి ఉందని, నక్సల్స్‌ను ఎదుర్కోవడంలో కోబ్రా దళం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోందన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 400 ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను ఏర్పాటు చేసినట్టు షా వెల్లడించారు.దీనివల్లే ఈ ప్రాంతాల్లో హింస తగ్గిందన్నారు. సుమారు 70 శాతం హింస తగ్గినట్టు చెప్పారు. ఇప్పుడు చివరిదశకు చేరుకున్నట్టు చెప్పారు. దేశ భద్రత కోసం సీఆర్పీబఫ్ చేసిన సేవలు అసాధారణమైనవని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడటం లోనైనా, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పాలన్నా, నక్సలైట్లను ఎదుర్కోవాలన్నా, సీఆర్పీఎఫ్ చేస్తున్న పోరాటం అసామాన్యమైందన్నారు. ప్రతి అచీవ్‌మెంట్‌లో సీఆర్పీఎఫ్ జవాన్ల పాత్ర కీలకంగా ఉన్నట్టు చెప్పారు. వాస్తవానికి ప్రతి ఏడాది మార్చి 19న సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950 లో ఈ రోజునే కేంద్ర హోం మంత్రి వల్లభాయ్ పటేల్ జెండాను దళానికి అందజేశారు. అయితే ఈ ఏడాది సంబరాలను పొడిగించిన నేపథ్యంలో ఏప్రిల్ 17న పరేడ్ నిర్వహించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే వేళ.. పాస్టర్లకు గుడ్ న్యూస్



అమరావతి, ఏప్రిల్ 17: మరికొన్ని గంటల్లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో పాస్టర్లకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు గురువారం నిర్ణయించారు.దీంతో 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు గరీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35, 000 చొప్పున లబ్ది చేకూరనుంది.2023 జనవరిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. ఆ క్రమంలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది.2024 మే, జూన్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో నిలిచాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ ఓటరు ఈ కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకొంటు వస్తున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది. మరోవైపు.. గత జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పలు పథకాల రూపంలో ప్రజలకు లబ్ది చేకూర్చింది. దీంతో ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. దీంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు.. అమల్లో కొంత ఆలస్యం అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే పలు పథకాలను సీఎం చంద్రబాబు ప్రారంభించి అమలు చేస్తూ వస్తున్న విషయం విధితమే.

## బోరుగడ్డ అనిల్‌కు గట్టి షాక్



అమరావతి, ఏప్రిల్ 17: నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైసీపీ కార్యకర్త, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌కు ఏపీ హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. అతడి తల్లి అనారోగ్యంతో ఉన్నట్లు ఇచ్చిన సర్టిఫికేట్‌పై రాత, సంతకం తనది కాదని లలితా సూపర్ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవ శర్మ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే పోలీసులకు వైద్యుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బోరుగడ్డ అనిల్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.ఈ నేపథ్యంలో డాక్టర్ రాఘవశర్మ వాంగ్మూలాన్ని ఓ జ్యుడిషీయల్ ఫస్ట్ క్లస్ మేజిస్ట్రేట్‌తో రికార్డు చేయించి తమకు పంపాలని గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఏపీ హైకోర్టు గురువారం ఆదేశించింది. అయితే ఇప్పటికే రికార్డు చేసి కోర్టు ముందుకు తెచ్చిన వైద్యుడి వాంగ్మూలం రికార్డును గుంటూరు జిల్లా ప్రదాన న్యాయమూర్తికి పంపాలని రిజిస్ట్రీని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది.ఇక పిటిషనర్ బెయిల్ పిటిషన్‌పై విచారణ నిర్ణయాన్ని వెల్లడించాలని బోరుగడ్డ అనిల్ తరుపు న్యాయవాది హైకోర్టును అభ్యర్థించారు. అయితే ఈ అభ్యర్దనను హైకోర్టు నిర్దంద్వంగా తొసిపుచ్చింది. ఈ నకిలీ సర్టిఫికేట్ వ్యవహారంలో నిజానిజాలు తేలిన తర్వాతే బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపడతామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఆ క్రమంలో ఈ కేసు విచారణను రెండు వారాల పాటు వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు.ఇక బోరుగడ్డ అనిల్.. తన తల్లి గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారంటూ గతంలో హైకోర్టుకు వెల్లడించిన సంగతి తెలిసిందే. దీంతో బెయిల్ కోసం నకిలీ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించి మధ్యంతర బెయిల్ పొడిగించుకున్నట్లు బోరుగడ్డ అనిల్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో తాను ఎలాంటి సర్టిఫికేట్ ఇవ్వలేదని లలితా సూపర్ స్పెషాల్టీ హస్పటల్ వైద్యులు డాక్టర్ పివి రాఘవశర్మ వెల్లడించారు. ఇక బోరుగడ్డ అనిల్‌పై కోర్టు దిక్కార చర్యలు ప్రారంభించాలంటూ అనుబంధ పిటిషన్‌ను ఏపీ హైకోర్టులో పోలీసులు తాజాగా దాఖలు చేశారు.

## మిథున్ రెడ్డి అభ్యర్థనను తిరస్కరించిన హైకోర్టు

అమరావతి, ఏప్రిల్ 17: వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి  ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసు  విచారణలో ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న ఎంపీ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. అయితే మద్యం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని న్యాయవాదుల సమక్షంలో విచారించాలని సిట్‌కు ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయవాదులు విచారణకు ఆటంకం కలిగించవద్దని స్పష్టీకరించింది. విచారణ సందర్భంగా అధికారులు చేయి చేసుకొని, దుర్భాషలాడే ప్రమాదం ఉందని పిటిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కార్యాలయంలో ఉన్న సీసీటీవీలో కనిపించేలా విచారణ జరపాలని అధికారులకు సూచిస్తూ.. విచారణ సందర్భంగా ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిటిషనర్ అభ్యర్థనను హైకోర్టు రిజెక్ట్ చేసింది. కాగా.. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డిని రేపు (శుక్రవారం) ఉదయం విచారణకు హాజరుకావాలంటూ ఏపీ సిట్ బృందం ఇటీవల నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

## వక్ఫ్ సవరణ చట్టంపై వాదనలు.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇనస్తా మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు.ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు.ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది.అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితోపాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది.మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటువంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటువంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

## భారత రాష్ట్రపతిని నిర్దేశించలేరు.. న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి కీలక వ్యాఖ్యలు



భారత న్యాయవ్యవస్థ లక్ష్యంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆమోదించడానికి గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నాలుగు రోజుల తర్వాత ఉపరాష్ట్రపతి ఈ అంశంపై స్పందించారు. న్యాయవ్యవస్థను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో మాట్లాడారు. రాజ్యసభ ఇంటర్న్‌ 6వ బ్యాచ్‌ను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన కోర్టులు రాష్ట్రపతిని నిర్దేశించే పరిస్థితి మనకు ఉండదని అన్నారు. సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలను ఇచ్చే రాజ్యాంగంలోని ఆర్టికల్ 142, "న్యాయవ్యవస్థకు 24/7 అందుబాటులో ఉన్న ప్రజాస్వామ్య శక్తులపై అణ్వాయుధ క్షిపణిగా మారింది" అని కూడా ఆయన అన్నారు.ఇలా ఉండగా, ఏప్రిల్ 13వ తేదీన రాష్ట్రాల గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి తప్పనిసరిగా 3 నెలల్లోపు నిర్ణయం తీసుకోవాల్సిందేనని సుప్రీంకోర్టు తొలిసారిగా గడువును నిర్దేశించిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి కూడా జ్యుడీషియల్ రివ్యూకు కట్టుబడి ఉండాలని ఆ తీర్పులో స్పష్టం చేసింది. తమిళనాడు అసెంబ్లీలో పాస్ అయిన బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ నెలల తరబడి పెండింగ్?లో పెట్టడాన్ని తప్పుపడుతూ సుప్రీంకోర్టు జడ్జిలు జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్?తో కూడిన బెంచ్ ఈమేరకు సంచలన తీర్పును వెలువరించింది."ఆర్టికల్ 201 ప్రకారం, ఒక బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి గవర్నర్ పంపినట్టయితే.. దానిని రాష్ట్రపతి ఆమోదించాలి, లేదంటే తిరస్కరించాలి. కానీ రాష్ట్రపతి ఎంత కాలంలోపు నిర్ణయం తీసుకోవాలన్నది రాజ్యాంగంలో పేర్కొనలేదు. అంతమాత్రాన రాష్ట్రపతికి 'పాకెట్ వీటో' అధికారం ఉందని అనుకోరాదంటూ తీర్పు చెప్పింది.అయితే, ఏదైనా ఒక బిల్లు విషయంలో రాజ్యాంగబద్ధతపై ప్రశ్నలు ఉత్పన్నమైనప్పుడు మాత్రం కార్యనిర్వాహక వ్యవస్థ కోర్టుల పాత్ర పోషించరాదని.. ఆర్టికల్ 143 ప్రకారం, దానిని సుప్రీంకోర్టుకు రిఫర్ చేయాలని చెప్పింది. కాగా, తమిళనాడు అసెంబ్లీలో పాస్ చేసి పంపిన 10 బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి పెండింగ్?లో పెట్టారు. దీనిపై డీఎంకే సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అసెంబ్లీ రెండోసారి పంపిన బిల్లులను గవర్నర్ ఆమోదించాల్సిందేనని తీర్పు వెల్లడించింది.

# సంపాదకీయం

శుక్రవారం 18-04-2025

## బంగారం... లకారం

బంగారం ధరలు కొత్త ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బుధవారం పది గ్రాముల పసిడి ధర రూ.98,000 మార్క్‌ను దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,650 పెరిగి రూ.98,100 కి చేరుకుంది. మొత్తానికి పసిడి ధర లక్షకు చేరువ అవుతోంది. అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యు ద్ధం పెరుగుతుండడంతో ప్రపంచ వ్యాప్తంగా బంగారం సురక్షితమై పెట్టుబడిగా భావించి ఇన్వెస్ట్ చేస్తున్నారు. పెరుగుతున్న బంగారం ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో గోల్డ్ రేటు సరికొత్త రికార్డులను నమోదు చేస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధర ఇదే రీతిలో పెరుగుతూ పోతే రాబోయే ఐదారు నెలల్లో రూ.లక్షన్నరకు చేరడం ఖాయమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.బంగారం ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలు, అమెరికా, చైనా మధ్య అంతకంతకూ పెరుగుతున్న టారిఫ్ యుద్ధం కారణంగా గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయి. అధిక సుంకాలు, వస్తువులు, ఖనిజాల ఎగమతులపై ఆంక్షల ఫలితంగా అమెరికాలో టెక్ కంపెనీల షేర్లు, ప్రధాన సూచీలు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా డాలర్ సూచీ 100 కంటే దిగువకు చేరడంతో సురక్షితమని భావించి బంగారం, వెండిపైకి పెట్టుబడులు తరలి వస్తున్నాయి. మరోవైపు అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గిస్తారనే అంచనాలూ బంగారం ధర పెరిగేందుకు దోహదం పడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం, నాడు 99.9 శాతం స్వచ్ఛత 10 గ్రాముల బంగారం ధర రూ.96,450 కి చేరుకుంది. అయితే ఈ నెల 11న ఒక్క రోజే పసిడి ధర దాదాపు రూ.6,250 పెరిగింది. బుధవారం పది గ్రాముల పసిడి ధర మరుసటి రోజు రూ.1,650 పెరిగి రూ. 97,650కి చేరుకుంది. ఎంసిఎక్స్ మార్కెట్ల లో జూన్ డెలివరీకి గోల్డ్ ఫ్యూచర్ రూ. 1,984 (2.12 శాతం) పెరిగి రూ. 95,435కి చేరుకుంది. ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ, మరోసారి బం గారం ధర గణనీయమైన వృద్ధిని సాధించింది.సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెం డి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలో కు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అ మెరికా, చైనా మధ్య పెరుగుతున్న వాణి జ్య యుద్ధం, మాంద్యం భయాల కారణంగా ఈ సంవత్సరం బంగారం ఔన్సుకు 3,700 డాలర్లకు చేరుకోవచ్చు. విదేశీ పెట్టుబడి బ్యాంకు గోల్డ్‌న్ శాచ్స్ ఈ అంచనాను విడుదల చేసింది. అంతర్జాతీయ ధరల ప్రకారం లెక్కిస్తే, భారతదేశంలో 10 గ్రా. బంగారం ధర రూ.1.10 లక్షల వరకు పెరగవచ్చు.పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ మాంద్యం వచ్చే ప్రమాదం పెరగడం వంటి కారణాల వల్ల ఇప్పటికే బంగారం కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. ఇటీవలి ధరల హెచ్చుతగ్గులు, స్థూల ఆర్థిక సంకేతాలు బంగారం ధర బుల్లిష్ ట్రెండ్‌కు దారితీస్తున్నాయని గోల్డ్‌మన్ సాచ్స్, యూబిఎస్ తెలిపాయి. సెంట్రల్ బ్యాంక్ కొనుగోళ్లు పెరగడం, సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ పెరగడం, పరిమిత సరఫరా సౌలభ్యం బంగారం ధరల పెరుగదలకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.అమెరికా వాణిజ్య సుంకాల చర్యల కారణంగా ఈ నెల ప్రారంభంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టి.. ఆ తర్వాత భారీగా పెరిగాయి. భారతీయ మార్కెట్లో బంగారం ధర లక్ష మార్క్ చేరువగా వచ్చింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఔన్స్ 4,500 డాలర్లు ధర ఉండవచ్చునని గోల్డ్‌మన్ సాచ్స్ చెబుతోంది. ఇదే జరిగితే దేశీయంగా తులం బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరడం ఖాయమని అంచనా వేసింది.యూబీఎస్ కూడా బంగారం ధరలపై అంచనాలను వెల్లడించింది. ఈ ఏడాదిలో బంగారం ధరలు ఔన్సుకు 3,500 డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. పెరుగుతున్న సుంకాల అనిశ్చితి, బలహీనమైన ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం, భౌగోళిక-రాజకీయ నష్టాలు కారణాలుగా తెలిపింది. మార్కెట్లో విస్తృత స్థాయిలో బంగారానికి భారీ డిమాండ్ ఉన్నప్పటికీ ధరల పెరుగుదలకు ఇంకా అవకాశం ఉందని యూబీఎస్ తెలిపింది.ట్రేడ్ వార్ మరింత ఉధృతమైతే.. బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు మాత్రం అంచనా వేస్తున్నారు. గోల్డ్‌మన్ సాచ్స్ సైతం బంగారం ధరలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతోంది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడంతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి.మదుపరులు సైతం పెట్టుబడుల కోసం పసిడి వైపు మొగ్గుచూపుతున్నారు. దాంతో బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు అమాంతం పెరిగిపోయాయి. టారిఫ్‌ల నుంచి చైనా మినహా అన్ని దేశాలకు 90 రోజులపాటు రిలీఫ్ అందించడంతో ఈక్విటీ మార్కెట్లు సైతం నెమ్మదిగా తేరుకుంటున్నాయి.పసిడి ధరలపై 2025లో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనాలను మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3,300 డాలర్లుగా అంచనా వేయగా ఆపై 3,700 డాలర్లు, ఇప్పుడు 4,500 డాలర్లు అంటూ అంచనా వేసింది.

## కార్మికుల పెండింగ్ జీతలకు మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా

### హాస్పిటల్ సూపరింటెండెంట్ పెండింగ్ జీతాల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు

### కార్మికుల జీతలకు మూడు కోట్లు చెక్ ఇచ్చిన ఉపయోగం లేకుంటే

కరీంనగర్ ఏప్రిల్ 17 కరీంనగర్ ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ డ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హాస్పటల్ ముందు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కార్మికులు విధులు బహిస్కరించి ధర్నా చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ కార్మికుల పెండింగ్ జీతలకు డిఎమ్ఈ హైదరాబాద్ వారు మూడు కోట్లు చెక్ రిలీజ్ చేసిన ఇంకా పెండింగ్ లో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. మూడు కోట్లకు 10శాతం కమిషన్ ఇస్తే రిలీజ్ చేస్తారా అని. ప్రశ్నించారు. అట్లా అయితే కార్మికులం అందరం కలసి బిచ్చమెత్తి ఇస్తామని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వీరారెడ్డి కార్మికులకు మూడు నెలల పెండింగ్ జీతాలు రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ మేరకు గత వారం క్రితం సమ్మె విరమించినము కానీ పెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు విఫలమైనరాని విమర్శించారు. కార్మికులు అంటేనే అధికారులు ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వకుంటే కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. చేసిన పనికి జీతం ఇవ్వాలని ధర్నా చేస్తే అధికారులు కార్మికుల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారని వాపోయారు. వరంగల్ నుండి లేదా కూలీలను తెచ్చి హాస్పటల్లో పనిచేపిస్తామని వారికీ రోజుకు 500/-లు ఇస్తామని ప్రభుత్వ హాస్పటల్ అధికారులు బెదిరింపులు చేస్తున్నారని అన్నారు. అవే డబ్బులు కార్మికులకు ఇస్తే చేస్తారు అంటే ఇవ్వమని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల జీతాల కోసం డిఎమ్ఈ హైదరాబాద్వారు 3కోట్ల చెక్ ఇచ్చిన ఫైనాన్స్ నుండి అప్రూవల్ రాలేదని కోర్రిలు పెడుతున్నారనీ అన్నారు. కార్మికుల జీతాల బడ్జెట్ కూడా ప్రభుత్వ ప్రభుత్వానికి 10 శాతం కమిషన్ ఇవ్వాలా అని ప్రశ్నించారు. పెండింగ్ జీతాలు వచ్చే వరకు విధులు బహిస్కరించి ధర్నా చేస్తామని అన్నారు. ప్రభుత్వాన్ని గొంతమ్మ కోరికలు కోరడం లేదని కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రతినెల 5వ తేదీలోపు కార్మికులకు జీతాలు చెల్లించాలి. కార్మికులచే టాయిలెట్స్ బాత్రూమ్స్ క్లీనింగ్ చేయించకూడదని దీనికోసం ప్రత్యేక స్కావెంజర్ను నియమించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు రెండు జతల బట్టలు ఇవ్వాలని, పిఎఫ్ ఇఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు పి. అరుణ్ టి. కళావతి నాయకులు సుమన్ మహేష్ మౌనిక రాజయ్య రజిత అరుణ కార్మికులందరు పాల్గొన్నారు.

## సురేష్ హత్య కేసులో నిందితుల అరెస్టు

నల్గొండ ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్) నల్గొండలో సంచలనం సృష్టించిన మణికంఠ కలర్ ల్యాబ్ యజమాని సురేశ్ హత్య కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు.ఈ కేసులో ప్రధాన సూత్రధారి అయిన రిటైర్డ్ ఎక్సైజ్ సీఐతో సహా నలుగురు నిందితులను నల్గొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఈ హత్యకు గల కారణాలను, నిందితుల వివరాలను మీడియాకు తెలియజేశారు.ఏప్రిల్ 11వ తేదీ రాత్రి 10:30 గంటల సమయంలో నల్లగొండలోని రామగిరి ప్రాంతంలోని గీతాంజలి అపార్ట్మెంట్లో ఉన్న మణికంఠ కలర్ ల్యాబ్లో గద్దపాటి సురేశ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఫోటోలు ప్రింట్ కావాలని చెప్పి లోపలికి వెళ్లిన దుండగులు, సురేశ్పై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి గొంతు కోసి పరారయ్యారు.ఈ హత్య కేసులో పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారిలో ప్రధాన నిందితుడు రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ మాతరి వెంకటయ్య. అతని కుమార్తె సంసారం నాశనం కావడానికి కారణం తన అల్లుడి అన్న గద్దపాటి సురేషే నని వెంకటయ్య భావించాడు.దీంతో నరేష్ మామ మరియు నరేష్ భార్య గద్దపాటి ఉమా మహేశ్వరితో కలిసి సురేశ్ను హత్య చేయించాలని పథకం వేశాడు. ఇందుకోసం గతంలో నేవీలో పనిచేసి రిటైర్డ్ అయిన స్పాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన చిక్కు కిరణ్ కుమార్ ఏ అ.ఐ. కుమార్ మరియు అతని తమ్ముడు ముషం జగదీష్లకు సుపారీ ఇచ్చాడు.మాతరి వెంకటయ్య అల్లుడు నరేష్ మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయని పోలీసులు ధ్రువీకరించారు.. దీనికి కారణం నరేష్ అన్న అయిన సురేషే నని వెంకటయ్య నమ్మాడు. సురేష్ను అంతమొందిస్తే తన అల్లుడు మారుతాడని దురాలోచనతో కిరణ్ కుమార్ను సంప్రదించాడు. సురేష్ మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడని తెలుసుకున్న వెంకటయ్య, ఉమా మహేశ్వరి ఇద్దరూ కలిసి సురేష్ను హత్య చేయించాలని నిర్ణయించుకున్నారు. కిరణ్ కుమార్ రూ. 15 లక్షలకు సుపారీకి ఒప్పుకొని రూ. 2 లక్షలు అడ్వాన్స్ తీసుకున్నాడు. తన పథకంలో భాగంగా కిరణ్ కుమార్ తన బంధువు జగదీష్ను రూ. 3 లక్షలకు ఒప్పించి హత్యలో భాగస్వామిని చేశాడు. నెల రోజులుగా నిందితులు నల్లగొండలో సురేశ్ కదలికలపై నిఘా ఉంచారు.ఏప్రిల్ 11వ తేదీ చెరువుగట్టు వద్ద జగదీష్తో కలిసి రాత్రి 10:20 గంటలకు సురేశ్ కలర్ ల్యాబ్కు చేరుకున్నారు. ఫోటోలు ప్రింట్ కావాలని అడగగా, సుదేశ్ రేపు రమ్మనడంతో అర్జెంట్గా కావాలని మాటల్లో పెట్టి పనిలో నిమగ్నమవ్వగానే అతనిపై కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. అనంతరం బైక్పై చెరువుగట్టుకు వెళ్లి రక్తపు మరకలున్న బట్టలు, కత్తులు కారులో పెట్టుకుని ముసి వాగు సమీపంలో పడేసి హైదరాబాద్ పారిపోయారు.ఈ కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ 2 టౌన్ సీఐ రాఘవరావు, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి త్వరితగతిన ఛేదించారు. జిల్లా ఎస్పీ ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని అభినందించారు.

## అసలు హిజ్రానే కాదు.. అఘోరిపై చర్యలు తీసుకోవాలి : జోగిని సంధ్య ఫిర్యాదు

మేడ్చల్, ఏప్రిల్ 17 : అఘోరిగా చెలామణి అవుతూ ప్రజలను మోసం చేస్తున్న అఘోరి అలియాస్ శ్రీనివాస్ అలియాస్ శివ విష్ణు బ్రహ్మ అల్లూరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామానికి చెందిన జోగిని సంధ్య ఇవాళ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జోగిని సంధ్య సీఐ శ్రీనాథ్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా జోగిని సంధ్య మాట్లాడుతూ.. సనాతన ధర్మం పేరు చెప్పుకొని ప్రజల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాడని, శివశక్తులు, జోగినిలు, హిజ్రా వ్యవస్థకు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. అతడు అఘోరికాదని, అసలు హిజ్రానే కాదన్నారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీలో ఆడపిల్లలాగా ఉండి, ఒక ఆడపిల్లను పెళ్లి చేసుకొని, తాజాగా వర్షిణి అనే అమ్మాయిని పెళ్లి చేసుకొని హిజ్రాలకు మాయని మచ్చ తెచ్చాడన్నారు. ఈ ఘటనతో అతడి బండారం బయటపడిందన్నారు.ప్రభుత్వం, పోలీసులు వెంటనే అఘోరిని అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మం కాపాడాలంటే ఇలాంటి వాళ్లను సమాజం నుంచి తరిమి కొట్టాలని, బయట ఎక్కడా తిరగనివ్వొద్దని ప్రజలకు సంధ్య విజ్ఞప్తి చేశారు. అతడికి మద్ధతు పలుకుతున్న వారిని సైతం బయటికి తీయాలని డిమాండ్ చేశారు.తప్పు చేసిన అతడిని శిక్షించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. నేను మొదటి నుంచి అఘోరి అలియాస్ శ్రీనివాస్‌పై పోరాటం చేస్తున్నానని, కత్తులతో దాడి చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ జోగిని సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించాం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



జవహర్‌నగర్, ఏప్రిల్ 17: ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఇవాళ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సాయిబాబాకమాన్ సమీపంలో మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి, శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో పెట్టుకుని అత్యవసరమైతేనే ప్రజలు బయటకు వెళ్లాలని అన్నారు. వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు ఇప్పటికే సూచించామని, దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం శుభపరిణామమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, సంగీతా రాజశేఖర్, సతీష్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జవహర్‌నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి, నాయకులు నర్సింహాయాదవ్, ప్రసాద్‌గౌడ్, నవీన్‌గౌడ్, మహేశ్, ఖాసీం, ప్రశాంతి, శోభా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి అమెరికా పర్యటనకు వెళ్లనున్న రాహుల్ గాంధీ



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈనెల 21 నుంచి 22 తేదీల్లో ఆయన యూఎస్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీ గురువారం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ఆ పార్టీ నేత పవన్ ఖేరా గురువారం ఎక్స్ వేదికగా ప్రకటించారు.తన పర్యటనలో రాహుల్ రోడ్ ఐలాండ్ (లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారని తెలిపారు. అక్కడ విద్యార్థులు, అధ్యాపకులతో చర్చలో పాల్గొననున్నట్లు చెప్పారు. అంతేకాదు ఎన్నారై సంఘాలు, ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతో రాహుల్ సమావేశం కానున్నట్లు తన పోస్ట్‌లో వెల్లడించారు. కాగా, గతంలో రాహుల్ గాంధీ విదేశాల్లో పర్యటించిన సమయంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. గత పర్యటనల్లో రాహుల్.. భారత్‌లో మత స్వేచ్ఛ, రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో తాజా పర్యటనలో ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేస్తారో అన్న చర్చ జరుగుతోంది.

## సెహబాష్... పోలీస్...

హైదరాబాద్, ఏప్రిల్ 17, (న్యూస్ పల్స్)దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ముఖ్యంగా పోలీసులపై భారత రాష్ట్ర సమితి నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులకు తొత్తులుగా మారిపోయారని ఆరోపిస్తున్నారు.. అయితే భారత రాష్ట్ర సమితి నాయకులు చేస్తున్న ఆరోపణలకు సరైన కౌంటర్ ఇవ్వడంలో విఫలమైన కాంగ్రెస్ నాయకులకు.. ఇప్పుడు బలమైన ఆయుధం లభించింది. ఎందుకంటే దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్ గా నిలిచారు.. ఇండియా జస్టిస్ రిపోర్ట్ -2025 నివేదిక ఈ వివరాలను వెల్లడించింది.. ఆ నివేదిక ప్రకారం తెలంగాణ పోలీసులు న్యాయ వ్యవస్థలో రెండవ స్థానం, న్యాయ సంబంధిత సేవలలో దేశంలోనే మూడో స్థానంలో నిలిచారు. న్యాయ సహాయం, జైళ్ల నిర్వహణను కలిపి చూస్తే జాతీయ స్థాయిలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. కెపాసిటీ, పోలీసింగ్ వంటి అంశాలలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక 2, 3 స్థానంలో నిలిచాయి. మొత్తంగా చూసుకుంటే న్యాయవ్యవస్థలు, పోలీసు వంటి విభాగాలలో దక్షిణాది రాష్ట్రాలు మిగతా ప్రాంతాల కంటే మెరుగ్గా ఉన్నాయి.. ఈ జాబితాలో కర్ణాటక ఫస్ట్ ప్లేస్ లో ఉంది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు రాష్ట్రాలున్నాయి. న్యాయ సహాయం, పోలీసు, న్యాయ వ్యవస్థ, జైళ్ల నిర్వహణ ఈ నాలుగు అంశాల ఆధారంగా దేశంలోనే పెద్ద, మధ్యస్థాయిలో రాష్ట్రాలను అధ్యయనం చేశారు. అనే ఆధారంగా నివేదిక రూపొందించారు. పది పాయింట్లు మార్కులుగా కేటాయించగా కేటాయించగా 6.78 స్కోర్ తో కర్ణాటక తొలి స్థానంలో గెలిచింది. 3.63 స్కోర్ తో పశ్చిమ బెంగాల్ చివరి స్థానంలో ఉంది పశ్చిమ బెంగాల్ కంటే జార్ఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ కాస్త ముందు స్థానంలో ఉన్నాయి. అయితే గత ఏడాది తెలంగాణ 11వ స్థానంలో ఉండగా.. ఈసారి మూడో స్థానానికి వచ్చింది. ఇక ఐదవ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. రెండవ స్థానానికి చేరుకుంది..మనదేశంలో ప్రతి లక్ష జనాభాకు సంఘటన 197.5 మంది పోలీసులు ఉండాలి. మనదేశంలో కేవలం 155 మంది మాత్రమే ఉన్నారు. బీహార్ రాష్ట్రంలో లక్ష జనాభా కు 81 పోలీసులు మాత్రమే ఉన్నారు. దీంతో ఈ రాష్ట్రం చివరి స్థానంలో ఉంది. అయితే గతంతో పోల్చి చూస్తే బీహార్ రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి కాస్త మెరుగ్గానే ఉంది.. కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు గత మూడేళ్ల వ్యవధిలో న్యాయవ్యవస్థపరంగా ఉత్తమ ఫలితాలు సాధించాయి. ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాలు జైళ్ల నిర్వహణలో ముందు వరుసలో ఉన్నాయి. ఇక జైళ్లకు వస్తున్న ఖైదీల సంఖ్య గతంతో పోల్చి చూస్తే 50% పెరిగింది.

# ఎవ్వరిని ఎదగనీయకుండా విశ్వరూపం

ఏలూరు, ఏప్రిల్ 17, మర్రి చెట్టు నీడలో ఏ చెట్టూ ఎదగదంటారు.. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వటవృక్షంతో మాజీ మంత్రి విశ్వరూప్ కుటుంబాన్ని ఆ పార్టీలోనే కొందరు నేతలే ఉదాహరణగా చెప్పుకుంటున్న వేళ.. వైసీపీ అధిష్టానం అందరికీ షాక్ ఇచ్చే న్యూస్ విడుదల చేసింది. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత మంత్రి పదవిని దక్కించుకున్న విశ్వరూప్.. ఆ తరువాత మంత్రివర్గ విస్తరణలో వైసీపీలో హేమాహేమీలుగా ముద్ర వేసుకున్న పేర్ని నాని, కొడాలి నాని లాంటి వాళ్లే మంత్రి పదవిని కోల్పోయినా విశ్వరూప్ మాత్రం మళ్లీ మంత్రి పదవిని కాపాడుకోవడమే కాకుండా ఇంకా మంచి పోర్టుపోలియో దక్కించుకున్నారు. పార్టీ టిక్కెట్టు విషయంలో టిక్కెట్టు దక్కించుకున్న విశ్వరూప్ ఓటమి తరువాత వైసీపీ జిల్లా అధ్యక్షునిగా పదవిని సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీ విడుదల చేసిన ఓ ప్రకటనలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆయన తనయుడు శ్రీకాంత్‌ను నియమిస్తూ పార్టీ అధినేత జగన్ నిర్ణయం తీసుకోవడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది..ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన అమలాపురంలో విశ్వరూప్ పార్టీలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ద్వితీయశ్రేణి నాయకులను ఎవ్వరినీ ఎదగనీయరన్న ఆరోపణలు ఆ పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. రేపన్నాక పార్టీలో టిక్కెట్టు రేసులో అడ్డువస్తారన్న ఆలోచనతోనే ఆర్థికంగా, సామాజికంగా బలం ఉన్నవారు ఎవ్వరైనా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తుంటే ఏదోలా వారిని తన అనుచరగణంతో అడ్డుకట్టవేసే ప్రయత్నం చేస్తుంటారన్న విమర్శలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చురుగ్గా ఉండే దళిత నాయకులకు పోటీచేసే అవకాశం కల్పించకపోవడం, వారిని కలుపుకోకుండా పక్కనపెట్టడం వంటి చర్యలుతో చేదు అనుభవాన్ని చవిచూసిన వారు చాలా సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేసిన సందర్భాలు నియోజకవర్గంలో కనిపించాయి. ఈ కారణంచేతనే చాలా మంది పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోయారని చెబుతుంటారు. తాజాగా వైసీపీ ప్రకటించిన పార్టీ పదవుల్లో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్త పదవులు దక్కించుకోవడంపై వైసీపీలోనే అసంతృప్తి జ్వాలలు నివురుగప్పిన నిప్పులా మారాయి.కోనసీమలో దళిత వర్గం నుంచి వైసీపీలో కీలక నేతగా ఉన్న పినిపే విశ్వరూప్ ఆపార్టీ చాలా ప్రాధాన్యతనిస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే దళిత వర్గంలోనే చాలా మంది ఔత్సాహిక కీలక నాయకులున్నా వారు కేవలం పార్టీ కార్యకర్తలుగానే మిగిలిపోతున్నామన్నది వారి వాదన కాగా తాజా పరిణామాలను పరిశీలిస్తే కోనసీమలో ఎస్సీ వర్గం నుంచి విశ్వరూప్ కుటుంబం తప్ప వేరే ఆప్షన్ లేదన్నట్లుగా రెండు కీలక పదవులు కట్టబెట్టడం చూస్తే ఇదే ఆలోచనలో ఉందా అన్నది స్పష్టం అవుతుంది. అయితే పార్టీ తీసుకున్న ఈనిర్ణయం పట్లా సొంత పార్టీలోనే విమర్శలు ఎదురవుతున్నాయి.. విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ వాలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ అనే వాలంటీరు హత్యకేసులో అభియోగాలను ఎదుర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్నారు కూడా. అయితే అవేమీ వైసీపీ పట్టించుకోకుండా తాజాగా ప్రకటించిన పదవుల్లో డాక్టర్ శ్రీకాంత్‌కు కీలకమైన అమలాపురం అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్త పదవిని కట్టబెట్టింది. గత కొన్ని రోజులుగా జిల్లా అధ్యక్షుడ్ని మారుస్తారన్న ప్రచారం జోరుగా సాగినా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా విశ్వరూప్‌నే కొనసాగిస్తారని, ఆయన తనయుడు శ్రీకాంత్ విషయంలో వాలంటీర్ హత్య కేసు అభియోగాలు అడ్డంకిగా మారతాయని అంతా భావించారు. అయితే వైసీపీ అధిష్టానం నిర్ణయం స్థానికంగా చర్చకు దారితీసింది. మొన్నటి సాధారణ ఎన్నికల్లో అమలాపురం వైసీపీ అసెంబ్లీ టిక్కెట్టు విషయంలో తండ్రీ కొడుకుల మధ్య వార్ నడిచిందని గుసగుసలు వినిపించాయి. ఒక దశలో తన తండ్రి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా టిక్కెటు తనకే కేటాయించాలని శ్రీకాంత్ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే అమలాపురంలో పోటీచేసేది నేనే అంటూ విశ్వరూప్ ప్రకటించడంతో ఆ వివాదం సద్దుమణిగింది. అయితే ఆ తరువాత శ్రీకాంత్ నియోజకవర్గానికి దూరం అయ్యారు. అయితే దీనిపై కూడా పలు విమర్శలు వచ్చాయి. తండ్రికి అమలాపురం, కుమారునికి పి.గన్నవరం టిక్కెట్టు కేటాయిస్తారనే ఈతరహా మైండ్ గేమ్ ఆడారన్న గుసగుసలు వినిపించాయి..

# ఏబీవీ లెక్కేంటో...

కాకినాడ, ఏప్రిల్ 17, 2019 ఎన్నికలకు ముందు విశాఖ ఎయిర్ పోర్టులో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తి దాడి కేసుపై కొత్త రాజకీయం ప్రారంభమయింది. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అమలాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కోడికత్తి శీను కుటుంబాన్ని పరామర్శించారు. శీను తప్పు చేసి ఉండవచ్చు కానీ.. జగన్ మోహన్ రెడ్డి వైఖరి వల్ల ఆ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ అంశంపై వైఎస్ఆర్‌సీపీకి చెందిన పత్రికలో ఓ కథనం వచ్చింది. జగన్ కోడికత్తి శీను దాడి చేసినప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా ఏబీవీనే ఉన్నారు. జగన్ పై కోడికత్తి దాడి వెనుక ఆయన ఉన్నారని ఇదే సాక్ష్యమని.. ఆరోపించింది. వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా అదే ప్రకటన చేశారు. వెంటనే ఏబీ వెంకటేశ్వరరావు సోషల్ మీడియాలో స్పందించారు. జగన్ పై జరిగిన కోడికత్తి దాడి కేసు గురించి, శీనుకు జరిగిన అన్యాయం గురించి, విచారణ గురించి మొత్తం చర్చించడానికి తాను రెడీ అయినా.. అది సాక్షి టీవీలో అయినా సరే సిద్ధమని ప్రకటించారు. జగన్ పై కోడికత్తితో జనపల్లి శ్రీనివాసరావు దాడి చేసినప్పుడు కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే అప్పట్లో పోలీసులపై నమ్మకం లేదని కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని జగన్ , వైసీపీ తరపున హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ విచారణ జరుగుతున్న సమయంలోనే కేంద్రం తాము నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తో దర్యాప్తు చేయిస్తామని తెలిపింది. దాంతో కేసు ఏపీ పోలీసుల నుంచి ఎన్ఐఏకు బదిలీ అయింది. ఎన్ఐఏ సహజంగా.. జాతీయ భద్రతతో సంబంధం ఉన్న కీలక కేసుల్నే చూస్తోంది. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి తీసుకు వచ్చేలా ఏళ్ల తరబడి ప్రయత్నించి సక్సెస్ అయిన ఇప్పుడు ప్రశ్నిస్తోంది. అలాంటి ఎన్ఐఏ.. జగన్ పై దాడి కేసును సమగ్రంగా పరిశోధించింది. కోడికత్తి శీను దాడి చేయడానికి ఎవరూ పురికొల్పలేదని తేల్చారు. అయితే ఎనఐఏ లాంటి దిగ్గజ సంస్థ దర్యాప్తులో నిజాలు తేలలేదని వైఎస్ఆర్‌సీపీఆరోపిస్తోంది. జగన్ బాధితుడిగా సాక్ష్యం చెప్పడానికి కూడా కోర్టుకు హాజరు కావడం లేదు. దీనిపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఆరేళ్లకుపైగా జనపల్లి శ్రీనివాసరావు జైలుకే పరిమితమయ్యారు. జగన్ వీరాభిమాని అయిన జనపల్లి శీను జగన్ కు భారీ మెజార్టీ రావడానికి.. సానుభూతి వచ్చేలా దాడి చేశానని చెబుతూ వస్తున్నారు. కానీ ఆయనపై వైసీపీ నేతలకు మాత్రం అభిమానం లేదు. ఆయన టీడీపీ కుట్ర కారణంగా దాడి చేశారని నమ్ముతున్నారు.

# రద్దు చేస్తే... ప్రయాణం సాగేదెలా...

అనంతపునం, ఏప్రిల్ 17, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజన్‌లో ధర్మవరం స్టేషన్ వద్ద యార్డ్ రీ మోడలింగ్ పనులు జరుగుతున్నాయి. దాని కారణంగా కీలక రైళ్లను రోజుల తరబడి దక్షిణ మధ్య రైల్వే శాఖ రద్దు చేసింది. అలాగే మరికొన్ని రైళ్ల రూట్ మార్చింద. కొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు.

1) 57403- తిరుపతి -గుంతకల్ ట్రైన్ 16.04.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు. 2) 57404- గుంతకల్ -తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 19.05.25 వరకు రద్దు చేశారు. 3) 57405 - తిరుపతి - కదిరి దేవరపల్లి ట్రైన్-15.04.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు. 4) 57406- కదిరి దేవరపల్లి - తిరుపతి ట్రైన్ 15.04.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 5) 06595- ఖాఖీ బెంగళూరు -ధర్మవరం ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 6) 06596- ధర్మవరం -ఖాఖీ బెంగళూరు ట్రైన్ 05.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 7) 77213-గుంతకల్ - హిందూపూర్ ట్రైన్ 04.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు. 8) 77214- హిందూపూర్ - గుంతకల్ ట్రైన్ 05.05.25 నుంచి 18.05.25 వరకు రద్దు చేశారు. 9) 12765-తిరుపతి -అమరావతి ట్రైన్ మే నెల 06,10,13,17 తేదీల్లో రద్దు చేశారు. 10) 12766-అమరావతి -తిరుపతి ట్రైన్ మే నెల 05,08,12,15 తేదీల్లో రద్దు చేశారు. 11) 16571- యశ్వంత్ పూర్ - బీదర్ ట్రైన్ మే నెల 12,13,15 తేదీల్లో రద్దు చేశారు. 12) 16572-బీదర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 12,13,14,16 తేదీల్లో రద్దు చేశారు. 13) 16583-యశ్వంత్ పూర్ -లాతూర్ ట్రైన్ మే నెల 14,16, 17 తేదీల్లో రద్దు చేశారు. 14) 16584-లాతూర్ -యశ్వంత్‌పూర్ ట్రైన్ మే నెల 15వ తేదీన రద్దు చేశారు. 15) 11311- సోలాపూర్-హస్సన్ ట్రైన్ 11.05.25 నుంచి 16.05.25 వరకు రద్దు చేశారు. 16) 11312-హస్సన్ -సోలాపూర్ ట్రైన్ 12.05.25 నుంచి 17.05.25 వరకు రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు

1)17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు కదిరి స్టేషన్ వరకే వెళుతుంది2) 17248 ధర్మవరం- నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు- కదిరి నుంచి బయల్దేరుతుంది. 3) 17215- మచిలీపట్నం -ధర్మవరం- ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది. 4) 17216- ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుంది

పాక్షికంగా రద్దు అయిన రైళ్లు1) 17247-నర్సాపూర్ -ధర్మవరం ట్రైన్ 15.04.25 నుంచి 16.05.25 వరకు - కదిరి స్టేషన్ వరకే వెళుతుంది2) 17248- ధర్మవరం-నర్సాపూర్ ట్రైన్ 16.04.25 నుంచి 17.05.25 వరకు - కదిరి నుంచి బయల్దేరుతుంది. 3) 17215- మచిలీపట్నం -ధర్మవరం ట్రైన్ 01.05.25 నుంచి 16.05.25 వరకు - అనంతపురం స్టేషన్ వరకు మాత్రమే వెళుతుంది. 4) 17216-ధర్మవరం -మచిలీపట్నం ట్రైన్ 02.05.25 నుంచి 17.05.25 వరకు అనంతపురం స్టేషన్ నుంచి బయలుదేరుతుందిదారి మళ్లించిన ట్రైన్స్ ఇవే



1) 16331 ఊటా ముంబై -త్రివేండ్రం ట్రైన్ -04.05.25,11.05.25 తేదీల్లో గుంతకల్, అనంతపూర్, ధర్మవరం, హిందూపూర్ బదులుగా గుత్తి, రేణిగుంట మీదుగా వెళుతుంది2) 07605 తిరుపతి -అకోలా ట్రైన్ 09.05,25,16.05.25 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులుగా తిరుపతి,రేణిగుంట, గుత్తి స్టేషన్‌లపై నుంచి వెళుతుంది. 3) 07606- అకోలా -తిరుపతి ట్రైన్ మే 04,11 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి వెళుతుంది. 4) 12770- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 06,09,13,16 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.

5) 12769-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 05,09,12,16 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళు తుంది6)12731-తిరుపతి- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 08,11,15 తేదీల్లో పాకాల, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది

7) 12732- సికింద్రాబాద్ -తిరుపతి ట్రైన్ మే నెల 07,10,14 తేదీల్లో గుత్తి, ధర్మవరం,పాకాల బదులు గుత్తి, రేణిగుంట మీదుగా తిరుపతి చేరుకుంటుంది.


8) 07191-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 5,12 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళు తుంది. 9) 07192- మదురై-కాచిగూడ ట్రైన్ మే నెల 7,14 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు పాకాల, తిరుపతి, రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది10) 16339 ఊటా ముంబై- నాగర్ కోయిల్ ట్రైన్ మే నెల 6,7,8,10,13,14,15 తేదీల్లో గుంతకల్, అనంతపురం, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు గుంతకల్, గుత్తి, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది11) 16340-నాగర్ కోయిల్-మదురై ట్రైన్ మే నెల 5,6,7,9,12,13,14,16 తేదీల్లో తిరుపతి,పాకాల, ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు తిరుపతి, రేణిగుంట,గుత్తి మీదుగా వెళుతుంది12) 22715-కాచిగూడ-మదురై ట్రైన్ మే నెల 10,17 తేదీల్లో గుత్తి, ధర్మవరం, పాకాల, తిరుపతి బదులు డోన్, రేణిగుంట, తిరుపతి, పాకాల మీదుగా వెళుతుంది13) 22716-మదురై-తిరుపతి ట్రైన్ మే నెల 4,11 తేదీల్లో తిరుపతి, పాకాల, ధర్మవరం, గుత్తి బదులు తిరుపతి, రేణిగుంట, డోన్ మీదుగా వెళుతుంది14) 16591- హుబ్బిలి-మైసూర్ ట్రైన్ 15.05.25 నుంచి 20.05.25 వరకూ గుంతకల్, అనంతపురం, ధర్మవరం బదులు బళ్లారి, రాయదుర్గ్,యశ్వంతపూర్ మీదుగా వెళుతుంది15) 16592- మైసూర్- హుబ్బిలి ట్రైన్ 11.05.25 నుంచి 17.05.25 వరకూ ధర్మవరం, అనంతపురం,గుంతకల్, బదులు యశ్వంతపూర్, రాయదుర్గ్, బళ్లారి మీదుగా వెళుతుంది. 16) 12592-యశ్వంత్ పూర్-గోరఖ్ పూర్ ట్రైన్ మే నెల 12న యశ్వంత్‌పూర్, ఎలహంక,ధర్మవరం, అనంతపురం, గుంతకల్ బదులు యశ్వంత్ పూర్, గుంతకల్,బళ్లారి, రాయచూరు మీదుగా వెళుతుంది. 17) 22831-హౌరా యశ్వంత్ పూర్ ట్రైన్ మే నెల 14న డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం బదులు డోన్, గుంతకల్, బళ్లారి మీదుగా వెళు తుంది. 18) 16532 - ఖాఖీ బెంగుళూరు-అజ్మీర్ ట్రైన్ మే నెల 16న యస్వంత్ పూర్, ధర్మవరం,గుంతకల్, బళ్లారి బదులు యశ్వంత్ పూర్, బళ్లారి, హుబ్బిలి మీదుగా వెళుతుంది. 19) 16531 అజ్మీర్- ఖాఖీ బెంగుళూరు- ట్రైన్ మే నెల 12న బళ్లారి,గుంతకల్, ధర్మవరం, యశ్వంత్ పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, యశ్వంత్ పూర్ మీదుగా వెళుతుంది. 20) 16533- భగత్ కీ కోఠీ - ఖాఖీ బెంగుళూరు ట్రైన్ మే నెల 14న బళ్లారి, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, యశ్వంత్‌పూర్ బదులు హుబ్బిలి, బళ్లారి, రాయిదుర్గ్ మీదుగా వెళుతుంది21) 22602- సాయి నగర్ షిర్డీ-చెన్నై సెంట్రల్ ట్రైన్ మే నెల 16 న గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపూర్, ఎలహంక, కృష్ణరాజపురం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది. 22) 16332- త్రివేండ్రమ్ - ఊటా ముంబై మే నెల 10 కృష్ణ రాజపురం, ధర్మవరం బదులు రేణిగుంట, గుత్తి మీదుగా వెళుతుంది.

# చెల్లెమ్మకు దారేది...

కడప, ఏప్రిల్ 17,వైఎస్ షర్మిల పయనమెటో తెలియడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఉండి ఆమెకు రాజకీయంగా ఎలాంటి పదవి లభించే అవకాశాలు కనిపించడం లేదు. దేశంలో ఇండి కూటమి వచ్చే సంకేతాలు అస్సలు కనిపించడం లేదు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ ఇక కోలుకునే పరిస్థితి లేదు. నాయకులు లేరు. క్యాడర్ లేని పార్టీని ప్రజలు ఆదరించరన్నది అందరికీ తెలిసిందే. మరొక వైపు వైఎస్ షర్మిల నాయకత్వంపై ఉన్న నేతల్లోనూ అసంతృప్తి నెలకొంది. ఆమె మీడియాకు మాత్రమే పరిమితమవుతున్నారని, పీసీసీ చీఫ్ గా పార్టీ బలోపేతానికి ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు బలంగా వినిస్తున్నాయి. అనేక మంది కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. అప్పుడప్పుడు హైదరాబాద్ నుంచి విజయవాడకు రావడం వైఎస్ జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడం, చంద్రబాబు ప్రభుత్వంపై నామమాత్రపు ఆరోపణలకు దిగుతూ ఆమె మమ అనిపించేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన నేతలందరూ పార్టీని వదిలి వెళ్లిపోయారు. సొంత జిల్లాలోనూ ఆమెకు గ్రిప్ దొరకడం లేదు. గత ఎన్నికల్లో జగన్ ను ఓడించగలిగానన్న తృప్తి మినహాయించి ఆమెకు రాజకీయంగా ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీలో తన తెలంగాణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విలీనం చేసినప్పుడు రాజ్యసభ పదవి ఇస్తామని చెప్పారన్న ప్రచారం జరిగింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీ మేరకే షర్మిల ఈ స్టెప్ తీసుకున్నారని కూడా చెబుతారు. అయితే ఇప్పుడు వైఎస్ షర్మిలను కేంద్ర నాయకత్వం కూడా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. డీకే శివకుమార్ ను ఇటీవల కలసినప్పుడు కూడా ఆయన కూడా రాజ్యసభ విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. ఏమీలేని రాష్ట్రంలో చీఫ్ గా ఉన్న నేతకు రాజ్యసభ పదవి ఇవ్వడం అనవసరమని బహుశ కేంద్ర నాయకత్వం భావించి ఉ ండవచ్చు. కాంగ్రెస్ లో సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. రాహుల్ గాంధీ, సోనియాకు అత్యంత ఆప్తులైన నేతలు అనేక మంది పెద్దల సభలో తమకు స్థానం దక్కుతుందని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో టెన్ జన్ పథ్ వైఎస్ షర్మిల వైపు చూసే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పుడు కాదు కదా.. వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకునే అవకాశాలు కనిపించడం లేదు.

# గంటాకు వార్నింగ్...

విశాఖపట్టణం, ఏప్రిల్ 17,మ్మెల్యే గంటా శ్రీనివాసరావుపై టీడీపీ అధినాయకత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ ఆంధ్రప్రదేశ్ పరువు తీసేలా ఉందని టీడీపీ అధినాయకత్వం అభిప్రాయపడింది. నిన్న గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. “ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టు



వచ్చిన నేను విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడినుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు. విశాఖ - విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇది విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి” అంటూ ట్వీట్ చేశారు.అయితే ఈ ట్వీట్ పై టీడీపీ అధినాయకత్వం గుర్రుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న సొంత పార్టీపై ఇలాంటి ట్వీట్లు చేయడం ఏంటని టీడీపీ నాయకత్వం ప్రశ్నిస్తుంది.

# కరకట్ట గెస్ట్ హౌస్ లలో ఏం జరుగుతున్నాయి...

విజయవాడ, ఏప్రిల్ 17,ఆంధ్రప్రదేశ్ అధికార వర్గాల మధ్య నెలకొన్న విభేదాలు ముదిరి పాకాన పడ్డాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు పట్టు సాధించే క్రమంలో జరుగుతున్న పరిణామాలు ప్రభుత్వానికి తలవొంపులు తెచ్చేవిగా మారుతున్నాయి. నిఘా వర్గాలకు తెలిసినా పూర్తి స్థాయి సమాచారాన్ని ఉన్నత స్థాయిలో నివేదించక పోవడంతో ప్రభుత్వ ప్రతిష్ట మసకబారుతోందనే విమర్శలు ఉన్నాయి. .ఏపీ ముఖ్యమంత్రి ఉండవల్లి నివాసానికి కూతవేటు దూరంలో. కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌ల్లో జరుగుతున్న కార్యకలాపాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని సార్లు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటిలో జరుగుతున్న పార్టీల్లో ఇటీవల ఓ ఉన్నతాధికారిని హనీ ట్రాప్ చేశారనే వార్తల నేపథ్యంలో పార్టీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కృష్ణా కరకట్ట వెంబడి ఉన్న కొన్ని గెస్ట్‌హౌస్‌లతో పాటు, మంగళగిరి ప్రాంతంలో వారాంతాల్లో ఉన్నత స్థాయి అధికారుల కోసం ఏర్పాటు చేస్తున్న పార్టీల వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పనులు చక్కబెట్టే పవర్ బ్రోకర్లు వీటిని నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.కృష్ణానది వెంబడి ఉన్న గెస్ట్‌హౌస్‌లతో పాటు స్విమ్మింగ్ పూల్స్, శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. కొందరు ఉన్నతాధికారులు వ్యాయామం కోసం, విరామ సమయాల్లో ఇక్కడ సేదతీరుతున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం జరిగిన పార్టీపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అర్థరాత్రి వరకు సాగిన ఈ పార్టీ వీడియోలను కొందరు సేకరించి ప్రభుత్వానికి చేరవేశారు. ఇదంతా పథకం ప్రకారం జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కరకట్ట వెంబడి ఉన్న వనంలో జరిగిన పార్టీపై నిఘా వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో కొందరు అధికారుల బదిలీలు జరిగాయి.మరోవైపు పథకం ప్రకారం పార్టీకి ఆహ్వానించి తనను బలి చేశారని ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అధికారి సన్నిహితుల వద్ద వాపోతున్నారు. ఇదంతా కుట్రలో భాగంగా జరిగిందని ఆయన చెబుతున్నారు.కరకట్ట పార్టీలో పాల్గొన్న వారి వ్యవహార శైలిపై ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నా అక్కడ జరిగిన పార్టీ, దాని నిర్వాహకులపై ఎలాంటి చర్యలు లేకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ముఖ్యమంత్రి నివాసానికి చేరువలో తరచూ ఈ తరహా కార్యక్రమాలు జరుగుతున్నా వాటిని కట్టడి చేయక పోవడం వెనుక గుట్టు అంతు చిక్కడం లేదు. ప్రభుత్వంలో కీలక స్థానాల్లో ఉన్న అధికారులకు వల వేసి వారిని ఉచ్చులోకి దించుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ శాఖల్లో త పనులు చక్కబెట్టుకోడానికి వారిని ప్రలోభాలకు గురి చేసి పబ్బం గడుపుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది.ఇటీవల కృష్ణా తీరంలో జరిగిన పార్టీపై ప్రభుత్వం తీవ్రంగానే స్పందించినా అక్కడ ఏమి జరిగిందో బయటకు పొక్కనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. పార్టీలో మద్యానికి మాత్రమే పరిమితమయ్యారా, చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడ్డారా అనే దానిపై స్పష్టత రాలేదు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు జరిగితే ఘటన జరిగిన ప్రదేశంలో పోలీసులు ఏం చర్యలు చేపట్టారనే దానిపై కూడా స్పష్టత లేదు.

ఈ తరహా కార్యక్రమాల నిర్వాహకుల్ని కట్టడి చేస్తున్న దాఖలాలు కూడా లేవు. హై ప్రొఫైల్ వ్యక్తుల కనుసన్నల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ఏపీలో కొందరు అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అవి ముఖ్యమంత్రి వరకు చేరడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు సన్నిహితులతో కలిసి వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఇటీవల పత్రికల్లో కథనాలు సైతం వెలువడ్డాయి.ఈ క్రమంలో అవినీతి ఆరోపణలు వచ్చిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం కూడా చర్చనీయాంశంగా అయ్యింది. కొందరు అధికారుల భార్యలు విజయవాడ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రత్యేకంగా కార్యాలయాలను, బొటిక్‌లు నిర్వహిస్తూ ప్రభుత్వ పనులు చక్కబెడుతున్నారని ప్రతి పనికి రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు ప్రచారం జరిగింది.ఆరేడుగురు అధికారులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చినా, ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారికి క్లీన్ చిట్ ఇచ్చేశారని ఐఏఎస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. 2018లో ఓ అధికారి క్రమశిక్షణా రాహిత్యంపై అప్పటి డీజీపీ ఠాకూర్ నివేదిక ఇచ్చినా వాటిపై చర్యలు తీసుకోలేదని, నివేదికలో ఉన్న ఆరోపణల్ని వ్యక్తిగత అంశాలుగా పరిగణించి వదిలేశారని సదరు అధికారి ఇప్పుడు కీలక బాధ్యతల్లో ఉన్నారని, వ్యక్తిగత అలవాట్ల ఆధారంగా కొందరిని టార్గెట్ చేయడం ఏమిటనే చర్చ జరుగుతోంది.




విభారెన్యూస్. నందికొట్కూరు:. ఏప్రిల్ 17 ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నందు ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు. శ్రీ చైతన్య పాఠశాలలో ఒలంపియాడ్ పరీక్షల్లో 179 మంది ప్రతిభ చాటారు. ట్యాబ్ మొదటి బహుమతి షేక్ షాహిన్ మరియు షేక్ నహీదా నూర్ కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి -2 మూడో బహుమతి -2 నాలుగో బహుమతి -3 ఐదవ బహుమతి-2, కన్సోలేషన్ ప్రైస్ గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్-63 మంది కన్సోలేషన్ ప్రైస్ మరియు గోల్డ్ మెడల్-11 గోల్డ్ మెడల్-27 గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ -59 ప్రత్యేక బహుమతి మరియు గోల్డ్ మెడల్-8 మంది సాధించారు. వీరిని ఏజీఎం సురేష్ ,ఆర్ ఐ చౌదరి, కోఆర్డినేటర్ రమణయ్య ప్రిన్సిపల్ దీప డీన్ఉ మామహేశ్వరరావు ఏఓగోపాల్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ఎంతగానో అభినందించారు.

## పారిశుద్ధ్య తొలగింపుకు ప్రత్యేక చర్యలు

--జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17-స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదించారు. గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ



ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్ఎమ్ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి,జిల్లాధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని సిఎస్ కు నివేదించారు. గ్రామీణ/ మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో చెత్త చెదారం తొలగింపుకు ప్రత్యేక డ్రైవ్ తో చేపట్టడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 19వ తేదీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్లను సూచించారు.

## మన భద్రత మన చేతుల్లోనే

--శక్తి టీం మహిళా పోలీసులు



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17- శక్తి యాప్ వల్ల మన భద్రత మన చేతుల్లోనే ఉందని శక్తి టీం మహిళా పోలీసులు పేర్కొన్నారు . మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని నంద్యాల శక్తి టీం మహిళా పోలీసులు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ నందు గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 100. 112 ,1930 నంబర్లపై అవగాహన కల్పించారు .ఈ యాప్ అత్యవసర పరిస్థితుల్లో మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు . అత్యవసర సమయంలో ఒకే (ఎస్ ఓ ఎస్ ) బటన్ ప్రెస్ చేయగానే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరుతుందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు ఇది ఎంతో మేలైన సాధనమని పేర్కొన్నారు."ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా అవసరం. అత్యవసర సమయంలో ఇది మన రక్షణకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని" మన భద్రత మన చేతుల్లోనే ఉంది" అని తెలియజేశారు.

# రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించండి

--జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా




---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17-రెవెన్యూ అంశాలపై తాసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో రెవెన్యూ, రీసర్వే అంశాలపై రెవెన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, డోన్ ఆర్డీఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన రీతిలో సర్వీసులు ఇచ్చేందుకు సానుకూల దృక్పథంతో వ్యవరించాలని తాసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ అంశాలపై రెవెన్యూ సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంతి రెండు రోజుల పాటు రోజుకు 11 గంటల చొప్పున అభివృద్ధిపై సమీక్ష చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి ? వాటిని మండల స్థాయిలో ఏవిధంగా అమలు అవుతున్నాయో అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తు న్నారని... ఈ మేరకు రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో మెరుగైన రీతిలో సర్వీసులు అందించాలన్నారు. జిల్లాలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూములు గుర్తించడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాలో సుమారు 5 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు వున్నాయని... ఇందుకు తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి భూముల విస్తీర్ణం, సంబంధిత భూములు ఏ సర్వే నెంబరులో వుందో తెలుసుకోవడానికి ఇన్వెంటర్ రిజిస్టర్లు నిర్వహించాలని తాసిల్దార్లను ఆదేశించారు.

## పన్ను చెల్లింపునకు రాయితీ గడువు పొడిగింపు---

నిరంజన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17-నంద్యాల పట్టణ పరిధిలో 2024-25 ఆర్థిక ఏడాదికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల బకాయిలను ఏకమొత్తంగా చెల్లించేందుకు వడ్డీపై 50 శాతం రాయితీ గడువు ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి గురువారం తెలిపారు. ప్రభుత్వం ఈ మేరకు తాజాగా ఉత్త ర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 2025-26 ఆర్థిక ఏడాదికి సంబంధించిన ఆస్తి ఖాళీ స్థలాల పన్నులు ఈ నెలాఖరులోపు చెల్లించిన వారికి ప్రభుత్వం 5 శాతం రిబెట్ అవకాశం కల్పించిందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపాల్టీ కార్యాలయంలో పట్టణ ప్రజలు సెలవు రోజుల్లో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మీసేవ, సీడీఎంఏ వెబ్సైట్ లేదా పురమిత్ర యాప్ ద్వారా కూడా పన్ను చెల్లించి రశీదు పొందవచ్చని సూచించారు.

## అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను హెల్మెట్ అవగాహన ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ.



విభారే న్యూస్ ఏప్రిల్ 17 కర్నూలు జిల్లా ప్రతినిధి..ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలి. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చు జిల్లా ఎస్పీ. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, రహదారి భద్రత నిబంధనల పై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహన ర్యాలీ, అధునాతన ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను కర్నూలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విలేకరులతో జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ సామాజిక భాద్యత కలిగిన దాతల సహకారంతో ట్రాఫిక్ నియంత్రణకు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ 35 బారికేడ్స్ , మైపర్ ఫార్మసి కళాశాల 10 బారికేడ్స్ , కెనరా బ్యాంక్ 5 బారికేడ్స్ మొత్తం 50 అధునాతన బారికేడ్స్ ను అందజేశారన్నారు. వారికి ధన్యవాధాలు తెలియజేస్తున్నామన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్స్, హాస్పిటల్స్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ పై అవగాహన కల్పించే 40 పెద్ద స్టిక్కర్స్ ను అతికిస్తారన్నారు. ఈ స్టిక్కర్స్ ఓవర్ స్పీడ్ చేయకూడదని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వావాహనాలు నడపాలని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించకూడదని అవగాహన కల్పించే విధంగా ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే 60 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. రాంగ్ రూట్ లలో వెళ్ళకూడదన్నారు. ఫుట్ పాత్ ఆక్రమణలకు పాల్పడకూడదన్నారు. ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఎండకాలంలో ట్రాఫిక్ సిబ్బంది గంటలకొద్ది ఎండ వేడిని తట్టుకుంటూ తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందని సూర్యుడి తాపం నుంచి రక్షణ, ఉపశమనం పొందేందుకు టోపిలు , వాటర్ బాటిల్స్, గ్లూకోజ్ ప్యాకెట్స్ ను అందజేశామన్నారు. అనంతరం బారికేడ్స్ దాతలైన మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వరరెడ్డి, మేనేజర్ ఖాధర్ భాషా, మైపర్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ ,కెనరా బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ లకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు బాబు ప్రసాద్, భాస్కర్ రావు,ప్రసాద్,సిఐలు మన్సురుద్దీన్, తేజమూర్తి, అబ్దుల్ గౌస్,ఆర్ ఎస్సై హుస్సేన్ కర్నూలు ట్రాఫిక్ పోలీసులు, కర్నూలు పట్టణంలోని షోరూమ్ ల సిబ్బంది,మైపర్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఉన్నారు.

## వ్యాధులొస్తున్నాయ్ - శుభ్రం చేయండి



- - విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17- ఎస్ బీ ఐ కాలనీ లో మురుగునీరు నిల్వ చేరి చుట్టుపక్కల వారికి ఇబ్బందికరంగా మారింది. డ్రైనేజీ లో సింక్ తీసేందుకు మురుగు నీటిని డైవర్షన్ చేసారు. మురుగు నీరు ఒకేచోట నిలియిపోయింది. పలితంగా దోమలు, ఈగలు చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. దీనిపై ఎన్నిసార్లు పిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పైపు లైను పగిలి - - నీరు వృథా---



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17-చాంద్ బడా 11వ వార్డు లో తాగునీటి ప్రధాన పైపులైన్ పగిలిపోయింది. దీంతో వృథాగా నీరు పోతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు . గత నాలుగు రోజులుగా సమస్య ఉన్నా మున్సిపల్ అధికారులు అలసత్వం చేస్తున్నారని స్థానికులు వాపోయారు. ఈ విషయమై అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ను వివరణ కోరగా .. పరిశీలించి వెంటనే మరమ్మతులు చేయిస్తా మని తెలిపారు.

## ఏప్రిల్ 19 వ తేది నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు--

డాక్టర్ రవి కృష్ణ జిల్లా చెసె సంఘం అధ్యక్షులు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 17- ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం మధ్యాహ్నం 3 గంటల కు నేరవాటి ఇంగ్లీష్ మీడియమ్ స్కూల్లో జిల్లా స్థాయి 7 , 9 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పేర్కొన్నారు. ఆయన ఒ ప్రకటన గురువారం



విడుదల చేశారు . ఈనెల 18వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు .ఇతర వివరాలకు 9010451585. కాల్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

## కర్నూలు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్రమంత్రిప్రహ్లాద్ జోషి ఘన స్వాగతం

కర్నూలుఉమ్మడి జిల్లాలో రెండు రోజులపాటు పర్యటన నిమిత్తం, పిన్నాపురం ప్రాజెక్ట్ సైట్, గ్రీన్ కో ప్రాజెక్టును పరిశీలించేందుకుగాను సాయంకాలం 6.10 గంటలకు కర్నూలు ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ డపబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,డ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి



నాగరాజు, బైరెడ్డి శబరి,పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.× కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ హోటల్ చేరుకున్న కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ డపబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ డ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి మర్యాదపూర్వకంగా కలిసి జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య పుష్పగుచ్చమం ను అందజేసి స్వాగతం పలికారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190